

# ఇంటర్వ్యూ

ఝా. గాయత్రి

వర్షం చినుకులు ... న్నాయి. ఒక్కసారిగా ... లను చెల్లాచెదురు చేయ ... అలా ఆకాశం కేసి ... ఊహలు ఈగల్లా ముసి ... వర్షం ఉధృతం ఎక్కు ... ఊహ చెదిరింది. అం ... అవ్వించిటివి ఉహ ... విరాక.

అప్పుడే గుడినుంచి ... దీపం వెలిగించకుండ ... అప్పుడు గుడినుంచి వచ్చి ... అంటూ లైట్ వేశాను.

అప్పుడే అన్నయ్య ... 'ఎందుకా కేకలు' అనా ...

రేపు రిజల్ట్స్ వస్తా ...

ఆ వార్త వినంగా ... 'ఏంటన్నయ్యా నిజంగా ... కంగారు పడుతున్నావ్ ... ఖాళీయేనా' అంటూ ... ప్రక్క బాధపడుతు ... రాత్రి గడవగలదా... వారక పోతుందా పి ... తుండగానే రాత్రి

... న్ అనుకుంటూ వ ... న ఈదురుగాలికి మేఘా ... నికి యత్నం చేస్తున్నాయి ... మున్న నాకు ఏవేవో ... కొన్నాయి. రాను రాను ... ంది. చటుక్కున ... అలా అయితే బావుండు ... అలా జరగదు. అంతలో ...

వచ్చిన అమ్మ 'ఏమి ... క్లో కూర్చున్నావే' అంటూ ... సి. 'మరచిపోయానమ్మా' ...

... స్తాడు రజ్జా అంటూ ... వినుక్కుంటూ.

... టు అన్నాడు.

గుండె దడదడ లాడిం ... 'I' నిజంగానే ఏం అం ... ఈసారి అమ్మాయి ... స్తూ వెళ్ళిపోయాడు. ... పడికి ఎగతాళి అవ్వ ... పించింది. అయినా ... గావి. అలా భయప ... డిచిపోయింది, అంద ...

మామూలుగా తెల్లారింది. కాని నాకు ఏదో భయం. ముఖం కడుక్కుని, పేపరుకోసం ఎదురుచూస్తూ కూర్చున్నా. అన్నయ్య ఆఫీసు కెళ్ళటానికి తయారవుతూ 'ఫోన్ చేస్తా రజ్జా క్లాసు వస్తుందిలే' అన్నాడు. సమాధానం చెప్పకుండ కూర్చున్నా.

అన్నయ్య పదిమిదింటి కంటా ఆఫీసు కెళ్ళిపోతాడు. అప్పుడే ఏడున్నర కావస్తోంది. ఈ పేపరు వాడికి బుద్ధి లేదు. పరీక్ష ఫలితాలు వస్తాయన్న రోజు తొందరగా తీసుకరాకూడదూ. అయినా వాడికేం తెలుసు. అనవసరంగా వాడిని తిట్టుకుంటున్నానే అని పించింది. అంతలో పేపరు కుర్రాడి కేక వినిపించింది. తొందర తొందరగా పేపరు విప్పిచూశాను.

బి. ఏ. ఫలితాలు ఒక్కసారిగా కాన్పించలేదు. కళ్ళకేనంబరు కన్పించలేదు. అన్నయ్య రాకతో ... తెప్పరిల్లి నంబరు చూడన్నయ్యా అన్నాను.

నీ నంబరు కనిపించలేదే రజ్జా అన్నాడు. అను కున్నంత అయింది. కళ్ళు తిరిగి పోతున్నాయి. సోఫా అంచు పట్టుకొని కూలబడ్డాను. అంతలో అమ్మ గొంతు వినిపించింది. ఏమయిందేమిటి అలా కూర్చుంది పోయిందే.

అన్నయ్యా సరిగ్గా చూడరా వణుకుతూ అంటున్న నన్ను నవ్వుతూ చూశాడు. ఛీ! పరీక్ష పోయి ఏడుస్తుంటే నీకు నవ్వులాటగా వుంది కాబోలు

అన్నా కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా.

పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం అవ్వించింది. పోతే పోయిందిలే! వెధవ పరీక్ష ... అంటూ నవ్వుకున్నాడు.

రజనీ! అన్న కేక విన్పించింది. ... అప్పుడే వచ్చేసిందే లక్ష్మి అనుకుంటూ వచ్చా ...

వచ్చీ రాగానే 'కంగ్రాట్స్' రజ్జా అంది ... పోయాను అప్పుడే ఎగతాళి చేయటానికి వచ్చా ... అన్నాను కానేపటికి. ఈసారి తెల్ల బో ... లక్ష్మి వంతయింది. ఏమిటి రజ్జా మతి పోయి ... సేను. నీకు సెకండు క్లాసు వచ్చిందే ... అయినా పొద్దుటే పేపరు చూడలేదేమిటి ...

'లేదు' అంటూ తొందరగా అన్నయ్య ... దున్న పేపరు తీసుకున్నా.

అన్నా! ఎంతగా ఏడిపించావు. అని మన ... అనుకుంటూ పైకి అనేశాను.

ఎవరే? అంది లక్ష్మి. అన్నయ్య ... లక్ష్మి వరికి పోయిందని, ఆ బాధలో పేపరంత ... లని చూడలేదు.

'ఇంక పెళ్ళే, బాలాసేపయింది.' అంటూ ... వెళ్ళిపోయింది. నిజంగా ఆ క్షణం నా ... ఆనందంతో నిండిపోయింది.

అమ్మా! అంటూ వంటింట్లో కెళ్లాను.

చెల్లాయి గారూ! అంటూ అన్నయ్య ... కొచ్చాడు.

అదే ఇంకా ఆఫీసు కెళ్ళలేదేమిటి?

పోతే పోయిందిలే! ఈ రోజు సెలవు ... అంటున్న అన్నయ్యను చూసి అమ్మ ఎంత ... మానం వేసిందె అన్పించింది.

అమ్మా! ఉద్యోగం చేయాలని ... అంటున్న నన్ను చూసి రజ్జా! ఇంతవరకూ ... సరదాకొద్దీ చదివించాం. ఇంక పెళ్ళి ... అంటూ అన్నయ్య వైపు చూసింది.

ఏమోనమ్మా! ఆ విషయం రజ్జాతో ... న్నాను' అంటూ జారుకున్నాడు. అమ్మను ... వరికి ప్రాణం పోయినంత పనైంది. ...

---


దీర్ఘరోగుల

ఉత్తమ వైద్యు ...



... ప్రయో ... అవయవము ... దగుట, అపస్మా ... మందు అనంత ... శుక్లనష్టము, నర ... కర్ణము, ఉబ్బసము, దగ్గు, బొల్లి, ... వ్యాధులు. కడుపునొప్పి, నొప్పులు ... మందుల ద్వారా చికిత్స చేయబడును.

డా॥ పి. కుమారస్వామిదేవ్ ...

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ నెం. ...

బ్రాంచి ...డి, శివాజీ ..., మద్రాసు.

ఓ షరతు మీద అంగీకరించి వి. ఉన్న ఊళ్ళో ఉద్యోగం వస్తే సరేనవి. ఇప్పటికి దరఖాస్తు పంపి ఇంటర్వ్యూ కోసం ఎదురు చూస్తున్నా. ఎన్ని రోజులయినా ఇంటర్వ్యూకు పిలుపు రాలేదు. అన్నయ్య జోస్యం నిజమవుతుందనుకున్నా. ఆ రోజు ఉదయాన్నే 'పోస్ట్' కోసం ఎదురు చూస్తూ కూర్చున్నా. అంతలో పోస్ట్‌మన్ కార్డు పడేశాడు. అది ఎదురు చూసిన కార్డు అయింది. కాని రేపే అనుకుంటూ అమ్మతో చెప్పాను.

కాని ఇంటర్వ్యూ తలచుకొంటే భయంగా వుంది. మొదటిసారి అనుభవం ఎలావుంటుందో... అని తలపోస్తున్న నాకు అన్నయ్య హడావుడిగా రావటం. అమ్మతో ఏదో చెప్పి వెళ్ళిపోవటం కన్పించింది.

రజ్జూ: రేపు పెళ్ళివారు నిన్ను చూసుకోవటానికి వస్తున్నారు అంది. ఆ మాటలు విన్న నాకు గుండెలో రాయి పడింది. రేపే ఇంటర్వ్యూ. రెండూ ఒకేసారే. అమ్మ బాబోయ్ ఎలా అనుకుంటున్నంతలో "రేపు నీ ఇంటర్వ్యూ మానేయ్' అంది. ఎలాగమ్మా! అన్నా ఏడుపు ముఖంతో.

'ఏమైనాసరే రేపు తప్పకవాళ్ళొస్తారు నీ యిష్టం' అంటూ వెళ్ళిపోయింది.

ఇదేమిటి ఆదిలోనే ఇన్ని ఆటంకాలు అనుకుంటూ కొద్దిసేపు కళ్ళు మూశాను. అన్నయ్య గుడ్ గుడ్ ఉదయం పదిగంటలకు అమ్మతో చెప్పి ఒప్పించాను.

ఆ రోజు ఉదయం సూర్యోదయం ఎంతో అందంగా కన్పించింది. అన్నయ్య హడావుడిగా అన్ని ఏర్పాటు చేయాలి అని అమ్మతో చెప్పి 'విష్ యూ గుడ్‌లక్' అంటూ వెళ్ళిపోయాడు. ఒక వేళ సెలెక్టయితే అతనికిష్టం వుండదేమో... అయినా ఇంకా నిశ్చయం కాలేదుగా... అన్న ధైర్యంతో బయలుదేరాను. నా కోటి వాళ్ళు చాల మంది వున్నారు. ఫస్ట్‌క్లాసు వచ్చిన వాళ్ళు వున్నారు. ఎలాగయినా సెలెక్షను తరువాత తెలుస్తుందిగా.

భోజనం ముగించి మాస పత్రిక చూస్తూ కూర్చున్నా. అప్పుడే రెండయింది అంటూ అమ్మ 'తొందరగా తయారుకా' అని హెచ్చరించింది. అలాగే అంటూ మొహం కడుక్కొని జడ వేసుకొని తయారయ్యాను. రజ్జూ! తొందరగా రావేయ్! అంటూ అన్నయ్య వెళ్ళాడు. కాఫీలు తీసుకున్నాక అమ్మా యిని తీసుకొని రండి' అని పిల్పించింది. అడుగులు తడబడుతూంటె వెళ్ళి కూర్చున్నాను. ఎలాగో ధైర్యంగా అతని వైపు చూశాను. అంతలో ఇంక లోనికెళ్ళమన్నారు.

కిటికీలోంచి చూస్తూ నిలబడ్డాను. రెండు ఒకే రోజు జరిగాయి. ఫలితమెలా వుంటుందో. మరుసటి రోజు తెలిసింది ఇంటర్వ్యూలో సెలెక్టు కాలేదని దిగులుగా వున్న నాకు హఠాత్తుగా అన్నయ్య రావటం కన్పించింది. రజ్జూ! 'ఒక దాంట్లో ఫెయిలయ్యావు. కానిగెలవవలసిన దాన్ని గెలిచావుగా' అన్నాడు.

విజయమే నవ్వించింది నాకు.

★

# పాఠకుల ప్రశ్నలకు శ్రీ చిన్నపరెడ్డి సమాధానాలు



ప్రగతి పాఠకుల ప్రశ్నలకు ప్రఖ్యాత సినీ నటుడు శ్రీ పి. చిన్నపరెడ్డి యం.ఎస్‌సి. సమాధానాలివ్వటానికి అంగీకరించారని తెల్పటానికి సంతసిస్తున్నాం. పాఠకులు తమ ప్రశ్నలను "ప్రశ్నలు - సమాధానాలు" శీర్షిక, ప్రగతి కార్యాలయం సూర్యారావుపేట-విజయవాడ - 4 అనే చిరునామాకు పంపగోరుతున్నాం.

# ఎయిత్ వండర్!

[ 14వ పేజీ తరువాయి]

పనిగట్టుకొని అడ్డదిడ్డమైన ప్రశ్నలు వేసి హడలగొట్టాడు.'

'పెర్రీన్ చొక్కా జేబు ఉన్నది వేసుకో; అందులో ఓ పదిరూపాయల కాగితం మధ్యకు మడిచి పెట్టి; (చెల్లనిదైనా ఫర్లేదు) దాబుగా మాట్లాడు; ఎటువంటి పరిస్థితులలోను దాన్ని మార్చకు; నీ జేబులో పదిరూపాయల నోటు చూసి నీకే ఉద్యోగం ఇంపగల సత్తవున్న వాడవని నిన్ను సగౌరవంగా కూర్చొ బెట్టి మాట్లాడతాడు.'

'ఆ సినీహీరోల పుట్టినతేదీలు. ఎన్నిసినిమాల్లో నటించారు. ఏ చిత్రం అత్యధిక దినాలు ప్రదర్శించారు. వారికి ఏ బిరుదులు ఉన్నాయి మొదలైనవాటిని కంఠతాపట్టేయ్!'

'వాడు అధికారంలో ఉన్నవాళ్ళను పట్టుకొని వేళాడు. వాళ్ళు చెప్పినదే వేదమను; చేసేదినాయ్యమను.

'ఏ విషయంతోను నీమనస్సు విప్పి మాట్లాడకు; దాపరికంతో మాట్లాడాలి.

'చెప్పేది, చేసేది ఎప్పుడూ ఒకటి కాకూడదు; పొగడ్తలు ఏ నోటిలో నానుతుండాలి!

ఈ సూత్రాలన్నీ పాటించినప్పటికీ నీకు ఉద్యోగం దొరక్కపోతే నన్ను చెప్పుచ్చుకొ్కట్టు. ఉద్యోగం వచ్చిందో కృతజ్ఞతగా చిన్న మందుపార్టీ ఎరేంజ్ చేయ్!'

అప్పలరాజు అనర్గళంగా ఆయాసంలేకుండా యిచ్చిన తన ఉపన్యాసాన్ని ముగించేసి 'వస్తా' అంటూ వెళ్ళిపోయాడు.

ఇన్నాళ్ళు అప్పలరాజుని కల్సుకుని అతని అమూల్యమైన సలహాలు తీసుకోనందుకు రాంబాబు తనను తానే తిట్టుకొన్నాడు. నెత్తినమొట్టుకొన్నాడు అప్పలరాజు చెప్పిన విషయాల్ని మరోసారి మననం చేసుకొంటూ అక్కడి నుండి బయల్దేరాడు.

అప్పలరాజు బోధ చేసిన 'ది టెన్ కమాండ్ మెంట్స్' రాంబాబు 'మైండ్' మీద బాగాపనిచేశాయి.

* * *

నెల రోజులు తిరక్కముందే రాంబాబు పట్టణ ప్రముఖులందరికి అభిమాన పాత్రుడయ్యాడు! పలుకుబడిగల పెద్దలకు సన్నిహితుడయ్యాడు. ఆర్నెల్లు పూర్తవ్వకముందే ఆంధ్రా బ్యాంకులో 'క్యాషియరయ్యేడు. ఆనరేషనలక్ష్మి కూతురుగగాం ఆనందరావుకి అల్లుడయ్యేడు. అందుకే రాంబాబు మిత్రులు 'సెవెన్ వండర్స్ ఆఫ్ ది వరల్డు'లో రాంబాబుకి ఉద్యోగం రావటాన్ని కూడా కలిపి 'ఎయిత్ వండర్స్' చేశారు.

★